


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 431 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 13 జూలై 2025 | వెల : 4/-





# ఇందిరమ్మ క్యాంటిన్లు

- అన్న క్యాంటిన్ తరహాలోనే ప్లాన్
- హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు
- త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది
- ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు

**హైదరాబాద్**

తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది. - మిగతా3లో



## మన దేశ శక్తులు అవే

- 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను
- భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది
- అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం
- నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను : ప్రధాని మోదీ

# కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు

- తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం జీవితంలో తాను చేసుకున్న అదృష్టం
- బీసీ రిజర్వేషన్ల పట్ల తమకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంది
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చరిత్రాత్మక నిర్ణయమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సామాజిక విప్లవానికి నాంది పలికిన ఈ సందర్భంలో తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం జీవితంలో తాను చేసుకున్న అదృష్టమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పట్ల తమకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు కానీ కనీసం హర్షించే స్థితిలో లేకపోవడం దౌర్భాగ్యమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ వారి హయాంలో మద్దతు ప్రకటించిందన్నారు. బీసీల పట్ల బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్. ఆనాడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి ఉందని - మిగతా3లో

## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?

- బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్
- 'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే.





## కుర్చీ అంత ఈజీగా దొరకదు

- చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్
- కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు
- ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు
- మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణలో రెండురోజులు వానలు

25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



## అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

- తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలి
- విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే
- మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి
- మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు
- మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది
- మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి?



# వాటర్ బాంబు..



**ఇటానగర్ :** చైనా టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్ ఆనకట్టను నిర్మిస్తుండటం భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఈ ప్రాజెక్టును 'వాటర్ బాంబ్'గా అభివర్ణించారు. చైనా సైనిక ముప్పు కంటే ఈ ఆనకట్టే ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉందిటిబెట్‌లో యార్లంగ్ త్సాంగ్పోగా పిలువబడే బ్రహ్మపుత్ర నది, అరుణాచల్ ప్రదేశ్, అస్సాంల గుండా ప్రవహించి బంగ్లాదేశ్‌లోకి వెళుతుంది. చైనా ఈ ఆనకట్టతో నదీ ప్రవాహాన్ని నియంత్రించగలదు. వర్షాకాలంలో నదికి భారీ వరదలు వచ్చినప్పుడు, చైనా ఒక్కసారిగా నీటిని విడుదల చేస్తే దిగువన ఉన్న భారత ప్రాంతాలు, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్ బెల్ట్, అస్సాం తీవ్రంగా ముంపునకు గురవుతాయి. దీనివల్ల లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ఈ ఆనకట్ట వల్ల సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం కూడా ఉందని ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. చైనా అంతర్జాతీయ జల ఒప్పందాలపై సంతకం చేయకపోవడం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను పంచుకోకపోవడం భారత్ ఆందోళనకు ప్రధాన కారణం. భూకంపాలు సంభవించే అవకాశం ఉన్న భౌగోళికంగా సున్నితమైన ప్రాంతంలో ఈ డ్యామ్ నిర్మాణం మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఈ ఆనకట్ట కూలిపోతే, దిగువనున్న ప్రాంతాలకు ఊహించని నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో, భారత్ కూడా తన నీటి అవసరాలు, వరద నియంత్రణ కోసం అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక ప్రాజెక్టును నిర్మించే ఆలోచనలో ఉంది.ఇండియా బార్డర్‌కు కేవలం 50 కి.మీ దూరంలో ఉన్న యార్లుంగ్ త్సాంగ్పోపై చైనా నిర్మించనున్న రహస్య మెగా ఆనకట్టను అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు "టిక్కింగ్ టైమ్ బాంబ్" అని అభివర్ణించారు. భారీ రిజర్వాయర్ సామర్థ్యం మరియు డేటాపై సున్నా పారదర్శకతతో, నిపుణులు దిగువన పర్యావరణ, వ్యూహాత్మక మరియు మానవతా ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు.

# ఈసీకి తలనొప్పిగా బీహార్ రాజకీయాలు




**పాట్నా :** భారత రాజకీయ వ్యవస్థలో ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ. ప్రజాస్వామ్య ప్రక్రియలను నిర్వహించే కీలక బాధ్యతను కలిగి ఉంది. అయితే, ఇటీవలి కాలంలో ఈసీ పై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గతంలో ఈసీపై పలు ఆరోపణలు చేశారు. తాజాగా సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, ఈసీ మోడీ పాలనను కాపాడే సంస్థగా దిగజారిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఈసీ పాత్ర, ఓటర్ల జాబితా నిర్వహణలో అవకతవకలు, స్వతంత్రతపై ఉత్పన్నమవుతున్న సందేహాలు వ్యక్తమవుతోంది.ఎన్నికల సంఘం భారత రాజ్యాంగం కింద స్వతంత్ర సంస్థగా రూపొందించబడింది. దాని ప్రధాన లక్ష్యం ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతం, పారదర్శకతను నిర్ధారించడం. అయితే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎం.ఎ.బేబీ లాంటి రాజకీయ నాయకులు ఈసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈసీని హిట్లర్ శకంతో పోల్చడం ద్వారా, బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయని సూచించారు. ఈ విమర్శలు ఈసీ నిర్ణయాలు, ముఖ్యంగా ఓటర్ల జాబితా నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం లోపించిందనే ఆందోళనలను బలపరుస్తున్నాయి.ఓటర్ల జాబితా నిర్వహణ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశం. ఎస్ఐఆర్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) వంటి కార్యక్రమాలు పేదలు, వెనుకబడిన వర్గాల ఓటింగ్ హక్కులను దెబ్బతీస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఓటర్ల జాబితా నుంచి నిర్దిష్ట వర్గాల పేర్లు తొలగించబడుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించడం వల్ల, ఈసీ నిష్పక్షతపై సందేహాలు తలెత్తుతున్నాయి. బీహార్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, ఇది నిర్దిష్ట రాజకీయ పార్టీలకు అనుకూలంగా పనిచేస్తోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్రమైన ఆటంకం కలిగిస్తుంది. ఈసీ స్వతంత్రతను నిరూపించుకోవడానికి, ఓటర్ల జాబితా నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో స్థానిక సంస్థలు, రాజకీయ పార్టీలతో సమన్వయం, సామాజిక కార్యకర్తల పర్యవేక్షణ అవసరం. అలాగే, ఈసీ నిర్ణయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం వంటి చర్యలు విశ్వాసాన్ని పెంచుతాయి. అదే సమయంలో, రాజకీయ పార్టీలు ఈసీపై ఆరోపణలు చేస్తూ, వాటిని రుజువు చేసే ఆధారాలను సమర్పించాలి. ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసం ఉంటే, అవి సంస్థలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈసీ, రాజకీయ పార్టీలు, పౌర సమాజం కలిసి పనిచేస్తేనే ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయగలం.

# అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు



**ఢిల్లీ:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగెంట్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ వ్యాఖ్యలు చేశారు. తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే. మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం. విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు. నివేదికపై మేము వారితో సమన్వయం చేసుకుంటున్నాం. తుది నివేదికలు త్వరలో వస్తాయని మేము ఆశిస్తున్నా. అనంతరం, ఒక నిర్ణయానికి వచ్చే వీలు ఉంటుంది. పైలట్లు, సిబ్బంది పరంగా ప్రపంచంలో మనకు అత్యంత అద్భుతమైన శ్రామిక శక్తి ఉంది. ఇది నేను నిజంగా నమ్ముతున్నాను. పైలట్లు, సిబ్బందే విమానయాన పరిశ్రమకు వెన్నెముక' అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఏఏఐబీ మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నివేదికలో.. ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు రిపోర్టులో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్టు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయెల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి. టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే క్రాష్‌ల్యాండ్ అయినట్టు తెలిపింది. ఈ మేరకు కాక్‌పిట? వాయిస్‌లో పైలట్ సంభాషణ రికార్డు అయినట్టు చెప్పుకొచ్చింది. ఇదే సమయంలో ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. అలాగే, ప్రమాదానికి ముందు విమానాన్ని ఎలాంటి పక్షి సైతం ఢీకొట్టలేదని వెల్లడించింది.

## జులై 15న భూమికి చేరుకోనున్న శుభాన్షు శుక్లా..

## వారం రోజులపాటూ క్వారంటైన్



యాక్సియం-4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాముల తిరుగు ప్రయాణం తేదీ ఖరారైన విషయం తెలిసిందే. జులై 14న వారి తిరుగు ప్రయాణం చేపడుతున్నట్లు నాసా గురువారం ప్రకటించింది. జులై 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఫ్లోరిడా తీరంలో ల్యాండ్ కానున్నారు. అయితే, వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు తరలించనున్నట్లు ఇస్రో తాజాగా తెలిపింది. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.

## 15న ఇండియాకు టెస్లా



**ముంబై :** మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ఢ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

## మన దేశ శక్తులు అవే

న్యూఢిల్లీ: వికసిత భారత నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడంలో ప్రభుత్వాన్నికున్న నిబద్ధతను రోజ్‌గార్ మేళా ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన శనివారం ఢిల్లీలో జరిగిన 16వ ఎడిషన్ రోజ్‌గార్ మేళా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజాగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా చేరిన 51 వేలకు పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారిని ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను. భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది. అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం. నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను. ఈ సందర్భంగా ఇతర దేశాలతో మనం చేసుకున్న ఒప్పందాలు ఖచ్చితంగా మన యువతకు ప్రయోజనం చేకూరుస్తాయి' అని ప్రధాని పేర్కొన్నారు. యువత ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం రోజ్‌గార్ మేళా నిర్వహిస్తోంది. యువతకు సాధికారత కల్పించడం, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడం కోసం దీనిని చేపట్టింది. రోజ్‌గార్ మేళా ప్రచారం ప్రారంభించినప్పటి నుండి, దేశవ్యాప్తంగా 10 లక్షలకుపైగా నియామక ఉత్తర్వులు అందించారు. 16వ ఎడిషన్ రోజ్‌గార్ మేళా దేశ వ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగింది. రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మం త్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలతో సహా వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లు, విభాగాలలో నియామకాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో యువత సాధికారత విషయంలో ప్రభుత్వనిబద్ధతను పునరుద్ఘాటించారు. 'అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించడంలో యువ స్నేహితుల భాగస్వామ్యాన్ని పెంచాలని నిశ్చయించుకున్నాం. దీనిలో భాగంగా జూలై 12న ఉదయం 11 గంటలకు, వేలాది మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తాం. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొంటున్నాను' అని ఆ పోస్టులో తెలిపారు.

## కుర్చీ అంత ఈజీగా దొరకదు



**బెంగళూరు:** కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నారు. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. కుర్చీ దొరికితే వదలొద్దంటూ అధికార పీఠంపై తనకున్న ఆసక్తి గురించి ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో న్యాయవాదుల సంఘం ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడ చాలామంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా అందులో కూర్చోవట్లేదు. కానీ, మేమందరం మాత్రం ఓ కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు. ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు. అందులో కూర్చోవాలి. మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని కర్ణాటక డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్.. నా సర్వస్వం: డీకే**

ఆయన వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా నవ్వులు చిందించారు. అయితే, ఇందులో ఆయన అధికారం అనే పదాన్ని ఉపయోగించనప్పటికీ.. రాష్ట్ర రాజకీయాలను ఉద్దేశించే డీకే ఇలా మాట్లాడారంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే డీకే, సిద్ధరామయ్య ల మధ్య కుర్చీలాట మొదలైన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై హస్తం పార్టీ తీవ్ర కసరత్తు చేసింది. చివరకు సీనియార్టీ, ఇతరత్రా అంశాలను దృష్టిలోపెట్టుకొని సిద్ధరామయ్యను హైకమాండ్ ఎంచుకుంది. అయితే, రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని అప్పటినుంచే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ స్పష్టతనిస్తూనే ఉన్నా.. రాజకీయం మాత్రం రసవత్తరంగా మారింది. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. అందుకే.. ఆయనను కొనసాగించేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

# రాజాసింగ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ



**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ ఆమోదించింది. దీంతో రాజాసింగ్ భవిష్యత్ నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే రాజాసింగ్ రాజీనామా చేసినప్పుడు ఆల్టర్నేటివ్ ప్లాన్ సిద్ధం చేసిపెట్టుకున్నట్లు సమాచారం. ఇటీవల బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాజాసింగ్ తాను కూడా పోటీ చేసేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిప్పుడు నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారంటూ ఆయన పార్టీకి, ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా లేఖ సమర్పించారు. దీంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎంపికపై కూడా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకుంది. తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి ఇచ్చారు. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది. .. అయితే రాజాసింగ్ పదకొండేళ్ల క్రితం బీజేపీలో చేరారు. వరసగా మూడు సార్లు రాజాసింగ్ కు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. దీంతో గోషామహల్ నుంచి మూడు సార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే వరస వివాదాలు ఆయన కొని తెచ్చుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయనపై కేసులు నమోదయ్యాయి. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంలోనూ, ఎంఐఎంపై విరుచుకుపడటంలోనూ బీజేపీ నేతల కంటే రాజాసింగ్ ముందుటారు. హిందుత్వం కోసమే తాను పనిచేస్తున్నట్లు రాజాసింగ్ చెబుతారు. అయితే మొన్న రాజీనామా చేసిన సమయంలోనూ తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరబోనని, తనకు, ఆ పార్టీ సిద్ధాంతాలు పడవని తెలిపారు. బీజేపీలో చేరినా ఆయనకు తనకు పదవుల విషయంలో అన్యాయం జరిగిందని భావించారు. శాసనసభపక్ష పదవి కూడా ఆయనకు దక్కలేదు. అందుకు కారణం ఆయన ఎవరి మాటవినరు. తాను తప్ప మరెవ్వరూ హిందుత్వం కోసం పనిచేయరన్న భావనతో ఆయన ఉంటారు. తనకు మించిన హిందుత్వ వాది మరొకరు ఉండరని తనకు తానే అనుకుంటారు. అందుకే బీజేపీలో ఉన్న నేతలను కూడా లెక్కచేయరు. శాసనసభ పక్ష నేతగా పదవి దక్కకపోవడానికి కూడా రాజాసింగ్ వ్యవహార శైలి కారణమని, బీజేపీలో 90 శాతం మంది రాజాసింగ్ ను వ్యతిరేకిస్తారు కాబట్టి ఇటు ఆపదవితో పాటు అటు పార్టీలోనూ మూడు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికయినా ఎలాంటి పదవులు దక్కలేదు. ఇది వాస్తవం.... కానీ రాజాసింగ్ మాత్రం రాజకీయాల నుంచి దూరం జరిగే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన రాజీనామాను పార్టీ ఆమోదించడంతో ఇక తదుపరి ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తారంటున్నారు. ప్రస్తుతం రాజాసింగ్ అమర్ నాథ్ యాత్రలో ఉన్నారు. యాత్ర నుంచి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారంటున్నారు. అందుకు కారణం ఆయన శివసేనలో చేరతారంటున్నారు. శివసేనలో చేరి ఇక్కడ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికలో గెలిచి తన సత్తా ఏంటో గోషామహల్ లో చూపాలని రాజాసింగ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. అందుకే ఆయన తన రాజీనామా ఆమోదించిందని తెలిసిన వెంటనే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న కలతో పగలనక, రాత్రనక పనిచేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను తాను ఢిల్లీకి తెలియచేయలేకపోయినా, తాను హిందుత్వం కోసమే పనిచేస్తుంటానని, హిందూ సమాజ హక్కులకసం తన గొంతుక వినిపిస్తుంటానని ట్వీట్ చేయడం దీనికి బలం చేకూరుస్తుంది. అదేజరిగితే ఉపఎన్నికలు జరిగితే గోషామహల్ లో బీజేపీకి కష్టకాలమేనని చెప్పాలి.

# కొండా అంశాన్ని ఏం చేద్దాం



**వరంగల్ :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్య తీసుకోవాల్సిందేనని వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరినట్లు తెలిసింది. లేకుంటే తాము ఇలాంటి అవమానాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని, ఖచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఈరోజు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మాట అనిపించుకుంది తామని, తిరిగి తమనే క్రమశిక్షణ కమిటీ ముందుకు పిలవడమేంటని వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమిటీ ఎదుట అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే వాస్తవాలు తెలుసుకోవాలంటే ఇరు పక్షాల వాదనలను ఎవరైనా వినాల్సి ఉంటుందని, సమస్యకు పరిష్కారం కనుగొనాలంటే అందరి వాదనలను వినాల్సిన బాధ్యత కమిటీ మీద ఉంటుందని చెప్పారు... అయితే వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం తాము ఇక ఎక్కువ సమయం ఉపేక్షించలేమని, కొండా మురళి తన ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. తాము ఆ నిర్ణయం తీసుకోక ముందే కొండా మురళిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము హైకమాండ్ వరకూ వెళ్లి తమ నిరసనను తెలియజేస్తామని క్రమశిక్షణ కమిటీ ఎదుట చెప్పినట్లు తెలిసింది. తమను బహిరంగంగానే దూషించిన కొండా మురళిని అలా వదిలేస్తే ఇక తమను ఎవరు జిల్లాలో లెక్క పెడతారని, తమకు ఫ్రీ హ్యాండ్ ఇస్తే తాము కూడా బహిరంగంగానే కొండా కుటుంబం పై విమర్శలు చేయడానికి రెడీ గా ఉన్నామని కూడా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవికి చెప్పినట్లు తెలిసింది. తమను దూషించిన వారిని వదిలేసి... అందుకు మల్లు రవి తనకు కొంత సమయం ఇవ్వాలని కోరారని, కమిటీ సమావేశంలో జరిగిన విషయాలు మీడియాకు చెప్పవద్దని కూడా ఎమ్మెల్యేలకు మల్లు రవి సూచించారు. కాగా వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లబ కొండా మురళిగా మారిపోయింది. ఈ వివాదం తెగదు తెల్లారేటట్లు లేదని ఎమ్మెల్యేలే కమిటీ ఎదుట అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. తమను దూషించిన వ్యక్తి నేరుగా కమిటీని కలసి, చివరకు వినతి పత్రంలోనూ తమను తప్పుపడుతూ ఇచ్చినప్పటికీ కమిటీ ఏం చేయకుండా మీన మేషాలు లెక్క పెడితే ఎలా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. తాము కూడా బహిరంగ వేదికలపై విమర్శలు చేసుకుంటూ పోతే పార్టీ పరువు బజారున పడుతుందని కూడా ఒక రకంగా హెచ్చరించినట్లు తెలిసింది. క్రమశిక్షణ కమిటీ సంఘం కమిటీ ఛైర్మన్ మల్లు రవి వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అందరినీ భోజనాలకు పిలవగా, అందుకు వారు సున్నితంగా నిరాకరించి వెళ్లడం కూడా కమిటీపై అసంతృప్తిని వెళ్లగక్కినట్లయిందని అంటున్నారు. మరొక వైపు క్రమశిక్షణ కమిటీ కొండా మురళిపై చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఒత్తిడి, మరొక వైపు జిల్లాలో బలమైన నాయకుడు మధ్య జరిగిన వివాదం కావడంతో సున్నితంగా దీన్ని పరిష్కరించడానికి క్రమశిక్షణ కమిటీ ప్రయత్నిస్తుందని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇద్దరినీ పిలిచి కూర్చోబెట్టి మాట్లాడితే తప్ప సమస్యకు పరిష్కారం లభించదన్న అభిప్రాయం నేతల్లో వ్యక్తమవుతుంది. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అంటే పెద్దగా ఎవరికీ భయం ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటారన్నది మాత్రం అత్యాశే అవుతుంది.

## ఇందిరమ్మ క్యాంటిన్లు...

-మొదటిపేజీ తరువాయి

హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి
2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ
3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ
5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.

## ఫోర్త్ సిటీటూ అమరావతి...

# కొత్త జాతీయ రహదారి

**హైదరాబాద్ :** తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్-పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు. అమరావతి-ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది. తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి.

## తెలంగాణలో రెండురోజులు వానలు



తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని, పలుచోట్ల బలమైన ఈదురుగాలులు వీచేందుకు అవకాశం ఉందని వివరించింది. గడిచిన 24 గంటల్లో నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, హన్మకొండ, సూర్యాపేట, ఖమ్మంతో పాటు పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు

-మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

**కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు**

ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉందనే విషయం అర్థం కావడం లేదని సెటైర్లు వేశారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయా? లేదా?, దెయ్యాల పీడ వదిలిందా?, కవిత ఎందుకు స్పందించడం లేదు? అని టీపీసీసీ ప్రెసిడెంట్ ప్రశ్నించారు. కవిత బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?



**ఢిల్లీ:** బీసీల విషయంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్. కాంగ్రెస్ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే. షెడ్యూల్-9లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుంది. మీరు పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి?. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో బిల్లు ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?. ఒకవేళ ఆమోదించిన కోర్టులలో నిలబడతాయా?. కాంగ్రెస్ పార్టీ చేసిన కుల సర్వే తప్పులతడకగా ఉంది. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తుంది. బుర్ర వెంకటేశం నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ గణాంకాలు ఎందుకు బయట పెట్టడం లేదు?. ఎంతమంది బీసీలు ఉన్నారనే లెక్క ముఖ్యం కాదు. బీసీ కులాల్లో ఎంతమందికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందో చెప్పాలి. ఈ వివరాలను దాచిపెట్టడం బీసీలను మోసం చేయడమే అవుతుంది. వికాస్ కిషన్ వర్సెస్ మహారాష్ట్ర కేసులో రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అయితే దీనికి ట్రిపుల్ టెస్ట్ అవసరమని సుప్రీం వెల్లడించింది. 50% రిజర్వేషన్లకు మించి వద్దని సుప్రీంకోర్టు చెబుతోంది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి అన్యాయం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు


**సిద్దిపేట:** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## సంపాదకీయం

# మూడు పార్టీల నోట అదే పాట

తెలంగాణ రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మూడేళ్ల ముందు నుండే మూడు ప్రధాన రాజకీయ శక్తులు- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ు ఒకే రాగాన్ని ఆలపిస్తున్నాయి: "100 సీట్లు మావే!". అసలు 119 స్థానాలున్న రాష్ట్రంలో ముగ్గురూ మెజారిటీ సాధిస్తామంటూ ధీమాగా ప్రకటించడమంటే ప్రజలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమా? లేక వాస్తవ రాజకీయ శక్తిని చూపించే వ్యూహమా? ఇప్పుడు ప్రధాన ప్రశ్న అదే. అయితే ఇది ఇక 119 సీట్లే గల రాష్ట్రం కాదు. ఓటర్ల సంఖ్య పెరగడం, నియోజక వర్గాల మధ్య జనాభా అసమతుల్యత, రాజ్యాంగం లోని 2002 మూడవ షెడ్యూల్ (84వ సవరణ) ప్రకారం (2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, 2001 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు స్తంభింప జేయ బడింది) 2026 తరువాత జనాభా లెక్కల ఆధారంగా తిరిగి నియోజక వర్గాల పునర్విభజన జరగవచ్చన్న అంచనాల నేపథ్యంలో తెలంగాణలో 153 నియోజకవర్గాలు ఉండే అవకాశంపైనే చర్చ మొదలైంది. కొన్ని అధికార పార్టీ నేతల ప్రకటనల ప్రకారం ఈ దిశగా కేంద్రం కూడా ఆలోచిస్తోందన్న సంకేతాలున్నాయి. 34 కొత్త నియోజకవర్గాలు వస్తే, సీట్ల సంఖ్యను దాటి అధిక మెజారిటీ సాధించడం రాజకీయ శక్తులకు మరింత ప్రాధాన్యం పొందిన లక్ష్యంగా మారుతుంది. ఈ నేపథ్యంలో "100 సీట్లు మావే" అన్న మాట ఒకప్పుడు ఊహా గానంగా కనిపించినా ు ఇప్పుడు అనేక పార్టీలు తమ రాజకీయ వ్యూహాల ఆధారంగా వాస్తవంగా తలపోస్తున్న అంచనాలుగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటి ప్రభుత్వం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చెదరగొట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యవతను ఆకర్షించే శైలితో పాలన సాగిస్తోంది. బడ్జెట్ పరిమితులు, కేంద్ర మద్దతు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, హామీల అమలు విషయంలో మొదటి ఏడాదిలోనే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. పాఠశాలల పునర్నిర్మాణం (మనా ఊరు-మన బడి), విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతు బంధు మొదలైన వాటి అమలు ప్రారంభ దశలో ఉంది. అయితే గ్రామీణ స్థాయిలో పరిపాలన యంత్రాంగం సజావుగా నడవక పోవడం, రాజకీయ పదవుల నియామకాల్లో అసమతుల్యత ు వీటిపై అసంతృప్తి కూడా ఉంది. అన్నింటినీ మించి వివిధ జిల్లాలలో నేతల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత అసమ్మతులు, అసంతృప్తులు రాష్ట్ర నాయకత్వానికి మింగుడు పడని అంశాలుగా మారాయి.అయినప్పటికీ, కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణ రాజకీయంగా మరింత గట్టి పడాలంటే ు అభివృద్ధి, సంక్షేమం, నియామకాల విషయంలో నిర్దిష్టత, పారదర్శకత ఉండాలి. అలాంటి ఫలితాలు కనబడితే ు రాబోయే 153 సీట్లపై 100కు పైగా గెలుపు" అనే ధైర్యానికి వచ్చే ఆశావాదం ఉంది. మరోవైపు, ఓటమిని ఎదుర్కొని మళ్లీ దూకుడు పంథా లోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఓగొప్ప ఆత్మ పరిశీలనా దశ. రాష్ట్రం ఆవిర్భవానికి కారక శక్తిగా గుర్తింపు పొందిన ఈ పార్టీ, 2014, 2018లో ఘన విజయాల తరువాత 2023లో అధికారాన్ని కోల్పోయింది. ఎన్నికల సమయంలో "మళ్లీ మేమే" అని చెప్పిన పార్టీ అధినేతకు ఈ ఫలితాలు తీవ్రమైన వ్యక్తిగత, రాజకీయ ఎదురుదెబ్బ. అధినేత తనయ జైలు పాలు కావడం, కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావులపై విచారణల పర్వాలు భారసాను నిత్యం కలవర పెడుతున్న అంశాలు. వీటికి ప్రతిస్పందనగా పార్టీలో నేతల మధ్య స్థాయిని మళ్లీ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా ు గ్రామీణ స్థాయిలో ప్రజల్లో విస్తరించిన అసంతృప్తిని పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది. పునర్నిర్మాణంలో కేటీఆర్, హరీష్ రావు వంటి యువ నాయకత్వం పార్టీని నూతన దిశగా నడిపించాలనే శ్రమిస్తోంది. ఇది పూర్తిగా కార్యాచరణగా మారితే ు బీఆర్ఎస్ మరోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. పైగా, పునర్విభజన వల్ల కొత్త నియోజకవర్గాల రాకతో గ్రామీణ ప్రాబల్యాన్ని మళ్ళీ సంపాదించేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఉంటుంది. అయితే ప్రజల్లో మళ్లీ విశ్వాసం పొందాలంటే, గత పాలన వైఫల్యాలపై స్పష్టమైన సమీక్ష, మార్పు ఉండాలి. లేకపోతే, "100 సీట్లు మాదే" అన్న నినాదం క్యాడర్ స్థాయిలో వినిపించినా, ఓటర్లను మోసగించ దగిన వాస్తవం కాదు. ఇక బీజేపీ విషయానికొస్తే, రాష్ట్రంలో ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో స్థిరమైన సామాజిక బలముండక పోవడం, నాయకత్వ నిర్దిష్టత లేకపోవడం సమస్యలు కావచ్చు. అయినా పార్టీ భావోద్వేగంతో నడుస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న స్థాయి, మోదీ నేతృత్వానికి ఉన్న ప్రజాదరణ, హిందుత్వ గణనీయత వంటి అంశాలతో రాష్ట్రంలో ప్రజా మద్దతు పొందే ప్రయత్నం కొనసాగుతోంది. మున్సిపల్, లోకసభ ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ సాధారణ, ఉప ఎన్నికలు వంటి వాటిలో అనుకోని విజయాలతో పార్టీ ఆశావాదం పెరిగింది. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి నేతల, రాష్ట్ర నూతన అధ్యక్షుని మధ్య సమన్వయ లోపం, సంఘటిత, సుస్థిర కమాండ్ లేకపోవడం, పల్లె ఓటర్ల వద్ద పార్టీకి స్పష్టమైన హామీలు లేని పరిస్థితి ు బీజేపీకి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. కానీ, కేంద్ర పునర్విభజన దిశగా అడుగులు వేస్తే ు బీజేపీకి 34 కొత్త నియోజకవర్గాల్లో "కమల కదలిక" సృష్టించే అవకాశాన్ని చూపించవచ్చు. అదే సమయంలో ప్రాంతీయ సమస్యలకు పునాదులపై గళమెత్తి గలిగితే ు కొత్త ఓటింగ్ బేస్‌ను సృష్టించేందుకు శ్రమించవచ్చు.ఇవన్నీ చూస్తే, మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటీ 100 సీట్లు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం విభిన్నంగా ఆలోచిస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చని అనుభవం, ప్రాధాన్యత లేని అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల్లో ప్రజలకు కనిపించని నాయకత్వం వంటి అంశాలు గతంలో ఓటర్లను తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇప్పుడు వారికి మాటలు కాదు, పని చేస్తేనే నమ్మకం. నియోజకవర్గ విభజన వల్ల వచ్చే మార్పులు, ప్రజాభిప్రాయ దిశలు ు అన్నింటికీ మించి ప్రజలకు అనుభవం ముఖ్యం. కొత్త సీట్లు రావడం ఒక రాజకీయ అవకాశమైతే ు ప్రజలకు ఇది ఓ కొత్త ఆశ. పాలన ఎలా ఉంటుందో, స్థానిక సమస్యల పరిష్కారం ఎటు పోతుందో అన్న అంచనాల ఆధారంగా ఓటింగ్ తీరును తీర్చిదిద్దే అవకాశం ఎక్కువ. అందుచేత, "100 సీట్లు మావే" అన్న నినాదం రాజకీయ నాయకులకు ధైర్యాన్ని నింపే మాట అయి ఉండొచ్చు. కానీ ప్రజలకు మాత్రం ఇది ఒకే మాట కాదు. వారికీ అవసరమైనది: ఆచరణలో మార్పు, పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో గమ్యం, నాయకత్వంలో నమ్మకం. 153 సీట్ల వేదికపైకి మారిన తెలంగాణ ఎన్నికల రాజకీయ యుద్ధంలో గెలుపు కేవలం నినాదాల ద్వారానే కాదు ు ప్రగతిశీల ప్రజానీకానికి తగిన నాయకత్వాన్ని ప్రతిబింబించగల విశ్వసనీయత ద్వారానే సాధ్యమవుతుంది.

# మౌన శిలలు... మానవ నాగరికతకు మూలస్తంభాలు



ఈ భూమి చరిత్రను అక్షరాలుగా వాచకంగా మోస్తూ, మౌనంగా పలికించే జీవన శిలలే రాళ్లు. ప్రకృతి వైవిధ్యానికి ఆధారంగా నిలిచే ఈ ఘన పదార్థాలు, భూమి ఆకృతిలో మౌలిక పాత్ర పోషించడమే కాక, మానవ నాగరికత నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచాయి. ప్రతి సంవత్సరం జూలై 13న అంతర్జాతీయ రాక్ దినోత్సవంగా నిర్వహించబడే ఈ సందర్భంగా, శిలల ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. రాళ్లు అనేవి కొన్ని లక్షల నుండి కోట్ల సంవత్సరాల భూగర్భ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన సహజ ఘన పదార్థాలు. ఇవి భూమి లోపల నుండి వెలువడిన లావా చల్ల బడడం, వాతావరణం కారణంగా వేరు చేయబడిన అవశేషాల సమాహారం, లేదా అధిక ఉష్ణోగ్రత, పీడనాల వల్ల తాలూకు రూపాంతరాలే. భౌగోళికంగా రాళ్లను మూడుగా విభజిస్తారు ు ఆగ్నేయ శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు. ఈ శిలలు మనకు భూమి చరిత్రను పఠించ గలిగే ఆధారాలను అందిస్తాయి. శిలాజాల్లో దాగి ఉన్న పురాతన జీవరాశుల అవశేషాలు, శిలా చిత్రాలు, రాతి లిపులు మానవ పరిణామ క్రమానికి దృశ్య రూపంగా మారాయి. ఈ కారణంగా శిలాజ శాస్త్రం, భూగోళ శాస్త్రం, ఖనిజ శాస్త్రం వంటి అనేక శాస్త్రీయ శాఖల అభివృద్ధికి శిలలు ప్రాథమికంగా ఉపయోగ పడుతున్నాయి. నిర్మాణ రంగంలో శిలల ప్రాధాన్యత అత్యంత ప్రాచీనమైంది. హరప్పా, మోహెంజొదారో నుండి ఖజురాహో, ఎలోరా, మహాబలిపురం వరకు ు భారత దేశపు నిర్మాణ వారసత్వానికి శిలలే పునాది. ఆధునిక యుగంలోనూ గ్రానైట్, మార్బుల్, బసాల్ట్ వంటి శిలలు ఇళ్ల నిర్మాణం, వంతెనలు, రహదారులు, మెట్రో నిర్మాణాల్లో విస్తృతంగా వినియోగించ బడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రపంచ నిర్మాణ రంగంలో దాదాపు 60 శాతం వరకు ప్రకృతి శిలలు ఉపయోగించ బడుతున్నాయి. ఆర్థిక పరంగా శిలలతో కూడిన ఖనిజ సంపద ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే గణాంకాల ప్రకారం, ప్రపంచ ఖనిజ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు. భారత్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గనుల పరిశ్రమ విలువ ?1.8 లక్షల కోట్లుగా నమోదైంది. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు వంటి విలువైన ఖనిజాల ఎగుమతులు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాయం రూపంలో తీసుకు వస్తున్నాయి. పరిశ్రమలలో సిమెంట్, గాజు, సిరామిక్, స్టీల్ తయారీ వంటి రంగాల్లో శిలలు ముడి సరుకులుగా కీలకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సున్నపురాయి వంటి శిలలు నేల ఆమ్లత్వాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగు పరుస్తాయి. పర్యావరణ పరంగా, శిలల పొరలు నీటి వడపోతను నియంత్రిస్తూ భూగర్భ జల నిల్వలకు సహాయ పడతాయి. ఇది నీటి భద్రతకు కూడా మూలాధారంగా మారుతోంది. శిలలు కేవలం భౌతిక వనరులుగా మాత్రమే కాక, కళా వారసత్వానికి ప్రతీకగా కూడా నిలుస్తున్నాయి. భారతదేశ శిల్ప కళలో శిలలపై చెక్కిన దేవతా విగ్రహాలు, శిలా రూపాలు, ఆలయ నిర్మాణాలు ప్రపంచ కళా రంగానికి గర్వకారణంగా నిలిచాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ క్షేత్రాలలో చాలా శిలా నిర్మాణాలే. రత్న శిల్పం, శిలాజ చిత్రలేఖనం వంటి కళారూపాలు భారత దేశానికే ప్రత్యేకమైనవి. ఒక్కో రత్నం ఒక తాత్విక భావనను, ఒక నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో శిలల వినియోగం అనియంత్రితంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 55 బిలియన్ మెట్రిక్ టన్నుల శిలలు తవ్వబడు తున్నాయి. ఇందులో అత్యధిక భాగం నిర్మాణ రంగం కోసం వినియోగించ బడుతోంది. ఈ విపరీత తవ్వకాలు భూమి వైవిధ్యాన్ని భంగపరిచే ప్రమాదం కలిగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నియంత్రణలు లేవడం, అక్రమ మైనింగ్ పెరుగుతుండటం పర్యావరణాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాక్ దినోత్సవం మానవాళికి శిలా సంపదపై చైతన్యం కలిగించే సందేశంగా మారుతుంది. విద్యా సంస్థలు శిలాజాల ప్రదర్శనలు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ వచ్చు. పాలకులు శిలా పరిరక్షణకు నిబంధనల రూపకల్పన చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు మద్దతు ఇవ్వాలి. ప్రపంచంలోని ఐస్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రకృతి శిలా నిర్మాణాలను రక్షిత జియోపార్కులుగా అభివృద్ధి చేస్తూ వాటిని విద్య, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారు. భారత్ లోనూ ప్రస్తుతం రెండు గ్లోబల్ జియోపార్కుల ప్రాజెక్టులు యునెస్కో పర్యవేక్షణలో ప్రారంభ దశలో ఉన్నాయి. ఇవి భవిష్యత్తులో శిలా సంరక్షణకు ఆదర్శంగా మారే అవకాశం ఉంది. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, శిలలు మన మౌలిక అస్తిత్వానికి మూలంగా ఉన్న శాశ్వత ఆధారాలే. అవి భూమి చరిత్రను తెలియజేసే మూగ వచనాలు, మన సంస్కృతికి ప్రతీకలు, మానవ అభివృద్ధికి మార్గదర్శకాలు. అంతర్జాతీయ రాక్ దినోత్సవం ఈ అర్థాలను గుండె నిండా గుర్తుచేసే సందర్భం. ఈ రోజును మనం ఒక పరివర్తనా దినంగా మార్చాలి - శిలలను కాపాడుదాం, అవగాహన పెంచుదాం, భవిష్యత్తును పరిరక్షిద్దాం. శిలలు... నిశ్శబ్దంగా మాట్లాడే భూమి జీవగాథలు. వాటిని అర్థం చేసుకుని, భవిష్యత్తు తరాలకు వినిపించేలా చేయడం మన బాధ్యత.

# కథా సాహిత్యానికి గుత్తి కథలు



తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుదయ కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించవచ్చు. గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం - ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం. ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు.స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి. కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమాన మవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది. గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శాత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి. ఆయన రాసిన కథా సంపుటుల్లో "వలస బాట", "సీతమ్మ వీధిలో", "చీకటి రేఖ" ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. "వలస బాట"లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. "సీతమ్మ వీధిలో" సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. "చీకటి రేఖ" వంటి రచనల్లో రాజకీయ అవగాహన, శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది. ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా -% జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి. వ్యాసకర్తగా ఆయన్ని విశ్లేషించినప్పుడు, ఆయన రచనల్లో భాష సరళంగా ఉంటూ కూడా భావంలో తీవ్రత కలిగి ఉంటుంది. ఆయన వ్యాసాల శైలి విమర్శాత్మకంగా ఉండేను గానీ, వ్యక్తిగత దూషణలకు దూరంగా, సామాజిక న్యాయంపై నిలబడేలా సాగుతుంది. వ్యంగ్యం ఆయన రచనా శైలిలో ప్రధాన సాధనం. ఆనాటి పాలకవర్గాలపై ప్రశ్నలు విసురుతూ, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని ఆయన రచనలు కలిగి ఉండేవి. గుత్తి కథలు సాహిత్యవేత్తలకే కాక, సామాజిక శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు విలువైన పాఠ్య సామగ్రిగా నిలుస్తాయి. శిల్ప పరంగా కాకపోయినా, వాటిలోని జీవం, వాస్తవికత, అభ్యుదయ దృక్పథం వాటిని మేటి కథలుగా నిలబెట్టాయి. కమ్యూనిస్టు భావజాలాన్ని కథా వస్తువుగా మలచిన తొలి తరం కథకుల్లో ఆయన ప్రాముఖ్యం ప్రత్యేకమైనది. 2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.

### తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది" అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ "సమయపాలన మా క్రమశిక్షణ" నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్థ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 - 1989) ఒకరు. ఆయన 1966-67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. 'యువభారతి' సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు.

# దేశంలోనే మొట్టమొదటి సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్





**మల్లాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**
**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి**
**మందముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూలై12(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్,నాచారం డివిజన్,మీర్ పేట్ డివిజన్,లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయం. ఇందుకు మనమంతా కృతజ్ఞత కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ,మల్లిఖార్జునఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్,మిర్ పేట్ నాచారం డివిజన్ల కాంగ్రెస్ బిసి నాయకులు సినియర్ నాయకులు అధ్యక్షులు, మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ,ఎస్ సి,ఎస్ టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్





**నియోజకవర్గంలోని బీసీలకు న్యాయం చేయాలని కోరిన రవికుమార్**

**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ ఇన్చార్జ్ విశ్వనాథన్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్,లను శనివారం గాంధీభవన్ లో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో బీసీలకులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ కోరారు. రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి,లు బీసీల అభ్యున్నతి కొరకై పాటుపడుతున్న నేపథ్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని గడ్డం రవికుమార్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో బీసీలకు ఉన్నత స్థాయి పదవులు కల్పించాలని ఆయన కోరారు. స్పందించిన తెలంగాణ ఇన్చార్జి విశ్వనాథన్ ఉప్పల్ నియోజకవర్గం బీసీలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు గడ్డం రవికుమార్ తెలిపారు.బీసీలకు న్యాయం చేకూర్చేందుకే 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఇందిరానగర్ లో రూ.5 లక్షలతో చేపట్టిన నూతన మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్లోని ఇంద్రనగర్ శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయ లైన్ లో అత్యవసరంగా రూ.5 లక్షలతో కొత్త వాటర్ పైప్‌లైన్ పనులను మంజూరు చేయించి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చేతులమీదగా శనివారం పనులను ప్రారంభించారు.గత నెలలో శ్రీసత్య నారాయణ స్వామి దేవాలయం నుండి నెహ్రూ నగర్ బద్దిపోచమ్మ దేవాలయం వరకు సి.సి.రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవాలు జరిగాయి. అయితే నిర్మాణ ప్రాంతంలో వాటర్ పొల్యూషన్ సమస్య తలెత్తడంతో,రోడ్డు పనులను తాత్కాలికంగా నిలిపివేసి,కొత్త వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది.అందులో భాగంగా పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్,బండారు వెంకట్రావు వేముల తిరుపతయ్య,భాస్కర్,ఆపిల్ శీను శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..


**కుటుంబ పోషణకు భారంగా ఉందని కార్మికుని మృతి..**



**రామాయంపేట,జులై12 (సూర్యరేఖ)** కూలి పనికి సరైన ఆర్థిక వనరులు లభించడం లేదని కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామాయంపేట పోలీసుల వివరాలు ప్రకారం... రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గొలుపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి భూమయ్య (44) పట్టణంలోని పలు ప్రాంతాల్లో కూలి పనిచేస్తూ జీవిస్తున్నారు. ఈనెల 11వ తేదీ తన సొంత ఇంట్లో బాత్రూంలోకి వెళ్లి గుర్తుతెలియని గడ్డి మందు తాగాడు. ఎందుకు తలుపు భూమయ్య తీయకపోవడంతో అతని భార్య వినోద వెళ్లి చూసింది. అప్పటికే భూమయ్య కిందపడి నురుగు కక్కుతూ ఉన్నాడు. ఏమైందని భార్య అడగడంతో గడ్డి మందు తాగానని చెప్పాడు.వెంటనే భార్య నార్సింగ్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.కానీ పరిస్థితి విషమించడంతో కొంపల్లి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.30 నిమిషాలకు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్థిక కారణాలవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుస్తుల ఆత్మగౌరవ పోరాటం..

**జన సమితి నేత నరసయ్య**




**హైదరాబాద్,జూలై12(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంతంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటం తమ ఆత్మ గౌరవ పోరాటమని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య అన్నారు. తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరిగిన మహాధర్నాలో ఆయన హాజరై ప్రసంగించారు.రాష్ట్రంలో ఏజెన్సీల వ్యవస్థను వెంటనే రద్దుచేసి ఉద్యోగస్తులకు నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా నేరుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం ద్వారా అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ,పీఎఫ్ వంటి అవకాశాలు లేవని,సెలవులు లేవని,ఏజెన్సీల ఆర్థిక దోపిడీ ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని నరసయ్య విజ్ఞప్తి చేశారు.ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారి పోరాటానికి అండగా ఉంటుందని ఆయన వెల్లడించారు.ఈ ధర్నాలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య,అధ్యక్షుడు శ్రీధర్, జిహెచ్ఎంసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్ అధ్యక్షుడు బాలరాజు,ప్రధాన కార్యదర్శి జగదీష్,నాయకులు భగవతి రెడ్డి, యాదగిరి ,వరలక్ష్మి,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు

## వినూత్న ఆలోచనతో అందరిని మెప్పించిన రైతు..




**నిజాంపేట,జూలై12(సూర్యరేఖ)** వర్షాలు ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.ఎక్కడికక్కడ దుక్కు దున్నే పనులలో ట్రాక్టర్లు బిజీగా మారాయి.ఒక పొలం నుంచి మరో పొలానికి వెళ్లాలంటే ప్రధాన రహదారులపై ప్రయాణించాల్సి వస్తుంది.ఈ నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలో ఓ రైతు శనగపల్లి రాజ్యం,రోడ్డుపై దమ్ము చక్రాలతో వెళితే రోడ్డు ధ్వంసం అవుతుందని రైతు తన ట్రాక్టర్ దమ్ము చక్రాలు రోడ్డుపై పడకుండా మరో ట్రాక్టర్ కు కట్టి తీసుకెళ్లాడు.రోడ్డుపై ఇనుప చక్రాలు పడకుండావెళ్తున్న ట్రాక్టర్ ను స్థానికులు ఆసక్తిగా గమనించారు.ప్రతి ఒక్కరూ ఆ రైతు మాదిరిగా బాధ్యత ఆలోచిస్తే రోడ్లు పాడు కావని స్థానికులు అంటున్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం





**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను,సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై 12(సూర్యరేఖ)** డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5కెలో రూ.14 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణం పనులను తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి శనివారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఎంతో కాలంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలోకి తీసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్నివేళలా ముందుంటానని,ఎక్కడ ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ. ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే,డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, సి.ఐ.భాస్కర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్,బాలయ్య గౌడ్ రాజు, రామకృష్ణ, చారి అంజయ్యగౌడ్ ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్,నిసార్ అహ్మద్ గోరి,కాలనీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ప్రదర్శన..



**ఉప్పల్,జూలై12(సూర్యరేఖ)** హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో "ఆర్టిస్ట్రీ షో" బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం,వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శన నిర్వహించారు.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిథులు శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు,వివాహం మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా"జాతిరత్నాభరణాల సముదాయం,"ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో 11 జూలై నుండి 14 జూలై,2025 వరకు నిర్వహించబడుతుందని షోరూం ప్రతినిధులు తెలిపారు.ఈ "ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందవచ్చునని తెలిపారు.బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఉందని అన్నారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు వజ్రాభరణాల మార్పిడిపై 100 శాతం విలువ నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను ఇస్తున్నామని తెలిపారు

# నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ను సత్కరించిన న్యూరాఘవేంద్రనగర్ కాలనీవాసులు





## సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ రోడ్డు నిర్మాణ పనులను పరిష్కరించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను శనివారం న్యూరాఘవేంద్ర నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. న్యూ రాఘవేంద్రనగర్ లో రూ.20 లక్షల వ్యయంతో రాఘవేంద్రనగర్ నుండి ఇందిరానగర్ వెళ్లే దారిలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులు పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు. గత కొద్ది కాలంగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసి కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ కట్ట బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్, నరసింహ రవి కాలనీవాసులు సత్తయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్,రహీంభాయ్,హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్-నారపల్లి కారిడార్ పనులు పూర్తి చేయాలని సిపిఎం సంతకాల సేకరణ



**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఉన్న కారిడార్ పనులను పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ... ఉప్పల్ నుండి నారపల్లి వరకు చేపట్టిన కారడార్ పనులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే జాప్యం జరుగుతుందని ఆరోపించారు.వెంటనే కారిడార్ పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న,సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు పెద్ద స్వామి,ఉపేందర్,మేడ్చల్ జిల్లా మహిళా సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు సృజన,వినోద,సిపిఎం పార్టీ నాయకులు రాజు, వజ్రయ్య, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు




**నిజాంపేట,జూలై12(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సికింద్రాబాద్ ఉజ్జయిని మాత మహంకాళమ్మ బోనాల సందర్భంగా ప్రతి ఏటా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి దూపదీప నైవేద్యాలతో బైండ్ల వారి నృత్య ప్రదర్శన మధ్య ఊరేగింపుగా తరలి అమ్మవారికి బోనాలు సమర్పిస్తామన్నారు.అమ్మవారి కృపతో పాడిపంటల సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలపై బస్సు చార్జీల భారం మోపితే సహించం..

**పాండు యాదవ్.**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టి ఇప్పుడు ఆ భారం సామాన్య ప్రజలపై బస్సు చార్జీల పెంపు రూపంలో భారం మోపేందుకు ప్రయత్నిస్తే సహించమని బీజేపీ గోల్కొండ జిల్లా మాజీ నగర అధ్యక్షుడు పాండు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ...ఇటీవల బస్ పాస్ చార్జీలను పెంచగా,ఇప్పుడు వన్ డే బస్ పాస్ ఛార్జీలను పెంచి,ఆ భారం ప్రజలపై మోపేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వసనీయ సమాచారం సీనియర్ సిటిజన్స్,మహిళల డే పాస్ ఛార్జీలు రూ.100 నుంచి రూ.120కి,సాధారణ ప్రయాణికుల చార్జీలు రూ.120 నుంచి రూ.150 కు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.త్వరలోనే అమల్లోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుందని,ఆ ప్రతిపాదన బెషరతుగా విరమించుకోవాలని,సామాన్య ప్రజలపై బస్సు చార్జీల భారం మోపితే సహించమన్నారు.ప్రభుత్వాన్ని ఇటూ ఆర్టీసీ యాజమాన్యాన్ని పాండు యాదవ్ హెచ్చరించారు.

# కుషాయిగూడ శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం





**ముఖ్యఅతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**
**ధర్మకర్తల ప్రమాణ స్వీకారం..**

**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** కుషాయిగూడ ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ధర్మకర్తలుగా సింగిరెడ్డి వెంకటరెడ్డి,తాళ్లపల్లి మేఘరాజు మైలారపు సదానందం నల్లచెరువుల రాకేష్ కేసిరెడ్డి సుజీత్ రెడ్డి,ఇందూరి రమాదేవి సార వినోద్ కుమార్,మూర మోహన్ రెడ్డి,గద్దల క్రాంతి కుమార్,మైలారం బాల నరసింహ సింగిరెడ్డి బలవంత్ రెడ్డి,శ్రీవెంకటరమణ చార్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ వీరేశం ఇన్స్పెక్టర్ ప్రణీత్,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి సీతారామ రెడ్డి,సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి ఏఎస్ రావునగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్,గడ్డం యాదగిరి,పోచయ్య,పెద్ది నాగరాజు, పెద్ది శీను కాప్రా డివిజన్ అధ్యక్షుడు,కొబ్బరి నాగ శేష అజీజ్,భూపాల్ రెడ్డి,కే.నాగరాజు,సుంకు శ్రీకాంత్ రెడ్డి,లింగం,మల్ రెడ్డి,బాబురావు,పూర్ణ యాదవ్ రాకేష్ యాదవ్,సత్యనారాయణ, సర్ఫరాజ్ వంశీ నరేందర్ గౌడ్,సంతోష్ చారి, వెంకటేష్ గౌడ్ నాయకులు,పురప్రముఖులు పాల్గొన్నారు.

# పాటల పల్లకి పోస్టర్ ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు




**నిజాంపేట,జూలై12(సూర్యరేఖ)** తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారులూ టీఎన్జీవో భవన్ లో 13న నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించే పాటల పల్లకి 12 గంటలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి వొళ్ళపు స్వామి మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో సాంస్కృతిక సారథిలో 550 ఉద్యోగాలు ఇచ్చారు. అందులో 200 మందికి పైగా ఆట పాట రాని కళాకారులకు అసలు ఉద్యమానికి సంబంధం లేని వారికీ ఉద్యోగాలు ఇచ్చారు. రసమయికి తెలిసిన వారికీ రసమయికి నచ్చిన వారికీ ఉద్యోగాలు ఇచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథినీ ప్రక్షాళన చేయాలనీ కోరుతూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు మెనిపెస్టోలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా అని మాట ఇవ్వడం జరిగింది. అందుకు ఇప్పుడు సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని,కాంగ్రెస్ ప్రభుత్వానికి పాటల పల్లకి ద్వారా విన్నవించడానికి ఈ పాటల పల్లకి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా అర్హులైన ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ సత్యనారాయణరెడ్డి పంజా మహేందర్ నసీరుద్దీన్ వై.వెంకటేశం గ్రామ అధ్యక్షుడు కొమ్మటబాబు, ఎమ్మార్పీఎస్టి ఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,లీడర్ ఎల్లం తలహ కళాకారులు దేవేందర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలకు పాలాభిషేకం చేసిన ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,జూలై12(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్,లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ల చిత్రపటాలకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ విజయ్,లు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ ఉపేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు సతీష్,డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ వాసు,వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య,టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి,వెలిగొండ డైరెక్టర్ ప్యాట మురళి,టెంపుల్ చైర్మన్ రాజురెడ్డి,ఎన్ జిఆర్ఐ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు,కిషన్ నాయక్,జల్లెల్ పాషా,కరిపే పవన్,భాను, ప్రకాష్,సిద్దులు,భాస్కర్,రాజు,చోట సుమిత్ మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో మెగా ఉచిత వైద్య శిబిరం.




**కామారెడ్డి,జూలై12(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మెడిసిటీ హాస్పటల్ ఘనపూర్ మేడ్చల్ లయన్స్ క్లబ్ ఆఫ్ రామయంపేట స్నేహబంధు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు,గొంతు వరిబీజము బీజ కొట్టు గడ్డలు కనతలు,థైరాడ్ గడ్డలు గర్భసంచికి సంబంధించిన సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు మొఖాల నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యల పై శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 400 మంది పాల్గొన్నారు. రూ.80 వేల విలువగల మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.65 మందికి కంటి శాస్త్ర చికిత్స ఆపరేషన్ త్వరలో ఉచితంగా చేస్తామని ఆసుపత్రి వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహబంధు హెల్త్ క్యాంపు చైర్మన్ పర్సన్ దామోదర్ రావు, సభ్యులు హనుమంతరావు బాలరాజు,శ్రీకాంత్, సాయి సందీప్,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## ఠాకూర్ జగత్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూన్నాం..




**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 12(సూర్యరేఖ)** మహంకాళి మైసమ్మ దేవాలయం చైర్మన్ ఠాకూర్ జగత్ సింగ్ స్వర్గస్తులైన్న వార్త వినీ జీర్ణించుకోలేక పోతున్నామని వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ),లు అయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో పర్మేష్ తాండేకర్, పి.రాజేందర్ యాదవ్,స్వరూప్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల యూత్ కాంగ్రెస్ కమిటీలకు మార్పులు..

**పదవులకై యువతకు జూలై 25 వరకు గడువు**



**శంకర్ పల్లి,జూలై 12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులకు కీలక ప్రకటన చేశారు.యూత్ కాంగ్రెస్ పాత కమిటీలను రద్దు చేసిన మహిపాల్, ఇప్పుడు నూతన అసెంబ్లీ, మండల,గ్రామ స్థాయి కమిటీలు మరియు వార్డు స్థాయి ఇంచార్జ్‌లను నియమించేందుకు చర్యలు ప్రారంభించినట్టు ప్రకటించారు.అయితే ఈ పదవులకు విత్ ఐవైసీ యాప్ ద్వారా గతంలో సేవలందించిన వారికే ప్రాధాన్యత ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గలవారై ఉండాలి. నియామక ప్రక్రియకు జూలై 25వ తేదీ చివరి గడువుగా మహిపాల్ పేర్కొన్నారు.అసెంబ్లీ స్థాయి నుండి వార్డు స్థాయి వరకు ప్రతీ కమిటీకి నివేదికలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఈ మార్పులు యూత్ కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకు ముందడుగు కాగా,నిజమైన కార్యకర్తలకు గుర్తింపు కల్పించే దిశగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. యువత ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ తెలిపారు

# కాంగ్రెస్ అగ్ర నాయకులకు పాలాభిషేకం చేసిన ఉప్పల్,చిల్కానగర్ కాంగ్రెస్ నాయకులు





**ఉప్పల్,జూలై12(సూర్యరేఖ)** స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉప్పల్,చిలకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బజారు జగనాథ్ గౌడ్,ఈగ అంజన్న,తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవిరెడ్డి,కొంపల్లి బాలరాజు ఆగం రెడ్డి,మంచాల రఘు,తూర్పటి జంగయ్య కిరణ్,భాస్కర్ రెడ్డి,నలవెల్లి మహేందర్ విజయ్ అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్,రామ్ రెడ్డి,నోముల సురేష్, నాగారం వెంకటేష్ ప్రేమ్ మల్లేష్,సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి చిన్నా శంకర్ జంగదీష్ సోను భాస్కర్ రావు రాధాకృష్ణ ఉదయ్ భాస్కర్ సుశీల హేమలత, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత బిఎస్ రావు రెండవ వర్ధంతి వేడుకలు

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యాప్రదాత బిఎస్ రావు..**
**శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రమేష్**



**మందమర్రి,జులై12(సూర్యరేఖ)** శ్రీచైతన్య విద్యాసంస్థల ద్వారా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్య ప్రదాత డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు 2వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం మందమర్రి శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.రమేష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొని బిఎస్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ రమేష్ మాట్లాడుతూ. శ్రీచైతన్య విద్యాసంస్థల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగం అభివృద్ధికి బిఎస్ రావు ఎంతగానో కృషి చేశారని లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పించారని కొనియాడా రు. 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను ప్రారంభించి అనతికాలంలోనే సంస్థను అగ్రగామిగా తీర్చిదిద్దారని,మొదట విజయవాడలో బాలికల జూనియర్ కళాశాలతో ఆయన ప్రస్థానం ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి,తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్, ఎంసెట్ కు కేరాఫ్ అడ్రెస్ గా శ్రీచైతన్యను ఉన్నతస్థానానికి చేర్చారని తెలిపారు. క్రమంగా 300 కుపైగా జూనియర్ కాలేజీలు 350 లకుపైగా టెక్నో స్కూళ్లు,100కు పైగా సీబీఎస్ఈ స్కూళ్లు స్థాపించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన గొప్ప విద్య ప్రదాత అని అన్నారు. అంతేకాక ఢిల్లీ,హిమాచల్‌ప్రదేశ్, కర్నాటకలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. 2006 నుంచి ఐఐటీ-జేఈఈ,ఏఐఈఈఈ,పీఎంటీ కోచింగ్ సెంటర్లను హిమాచల్‌ప్రదేశ్,చండీగఢ్, జారండ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఏర్పాటు చేస్తూ శ్రీచైతన్య నుంచి ప్రతీ ఏడాది వేలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులు బయటకు వస్తున్నారని ,వారి వెనుక బీఎస్ రావు కృషి మరువలేనిదని ఆయన విద్య సేవలను గుర్తు చేశారు.సంస్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు,లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు,సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత,తిరుమల,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ మహంకాళి దేవాలయ చైర్మన్ ఠాకూర్ జగత్ సింగ్ మరణవార్తతో అలుముకున్న విషాదం



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 12(సూర్యరేఖ)** ఒక విషాదకరమైన సంఘటనలో ప్రముఖ సంఘ సేవకులు,కార్వాన్ మహంకాళి దేవాలయ చైర్మన్ ఠాకూర్ జగత్ సింగ్ మరణించాడు. అయన గతకొంత కాలంగా అనారోగ్య సమస్యలతో భాదపడుతూ వైద్యం పొందుతున్నారు.ఠాకూర్ జగత్ సింగ్ మృతికి రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు సమాజసేవకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని అయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,సంతాపం తెలిపారు.పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

**పేదలను ఆదుకున్న మృదు స్వభావి..**
**ఠాకూర్ జీవన్ సింగ్..**

కార్వాన్ నియోజకవర్గం,పరిసర ప్రాంత ప్రజలు ఎప్పటికిమరచి పోలేని వ్యక్తి ఠాకూర్ జగత్ సింగ్ అని,ఆయనను కోల్పోవడం విచారకరమని అయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీఅర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.ఈ సందర్భంగా జీవం సింగ్ మాట్లాడుతూ...కరోనా కష్టకాలంలో అనేకమంది పేదవారిని ఆదుకోవడం జరిగిందని అన్నారు. పహిల్వాన్ అని అనేవారు కానీ అయన మనసు చాల సున్నితమైనదని ,అనేక మంది సమస్యలు తీర్చి వారి గుండెల్లో గూడుకట్టుకున్న మహనీయుడని ఆపదలో ఉన్నవారిని అన్నివిధాలా ఆదుకు న్న వ్యక్తి అని అన్నారు.

**కార్వాన్ మర్చంట్ అసోసియేషన్ ఘన నివాళులు..**

ప్రముఖ సంఘ సేవకులు మహంకాళి టెంపుల్ చైర్మన్ ఠాకూర్ జగత్ సింగ్ అకాల మరణ వార్తకు చింతిస్తూ వారికి కార్వాన్ మర్చంట్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు దేవర చంద్ర శేఖర్ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపము తెలియజేసారు.ఈ సందర్భముగా దేవర చంద్రశేఖర్ మాట్లాడుతూ. అయన ఆకస్మిక మరణ వార్త విని చాలా బాధగా ఉందని,ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు మనోనిబ్బరని మనోబలాన్ని ప్రసాదించాలనీ మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ఇంద్రసేనా రెడ్డి,పూర్ణ చందర్ రావుల సత్కారం, అభినందనలు



**నాంపల్లి,జూలై12(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన ఎన్.రామచంద్రరావును అభినందన సభలో మర్యాదపూర్వకంగా కలసిన భాజపా హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనా రెడ్డి,బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పూర్ణ చందర్ రావులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**ముస్తాబాద్,జులై12(సూర్యరేఖ):** ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన చిప్పలపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బచ్చు చౌదరి(33)తన స్నేహితులతో కలిసి 10 రోజుల క్రితం చికోడ్ గ్రామానికి వచ్చికూలీ పనులు చేసుకుంటూన్నాడు.తన కుటుంబ సమస్యల గురించి ఆలోచిస్తూ శుక్రవారం రోజు చిప్పల పెల్లి గ్రామంలో రోడ్డు పక్కన వున్న చెట్టుకు ఊరివేసుకుని మృతి చెందాడని మృతుని స్నేహితుడు బిష్ణు చౌదరి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపారు.

## కాటేదాన్,గగన్ పహాడ్,లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,జూలై12 (సూర్యరేఖ)** గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం పదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 వరకు పద్మశాలిపురం, మధుబన్ కాలనీ,ఆప్కోకాలనీ,శివాజీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీనగర్ పారిశ్రామికవాడ,శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామికవాడ,అక్షయ్ ఫుడ్ విద్యుత్ ఫీడర్,పహల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కాటేదాన్ లో..**

కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలో నిర్వహణ,డిసి డబ్ల్యూ పనులు చేయటానికి మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ రెండు పరిధిలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇంజనీరింగ్,బ్యాటరీ కంపెనీ, బసప్ప హెూటల్ రహదారి హనుమాన్ టెంపుల్ ప్రాంతం,మినార్ హెూటల్ ప్రాంతం,స్వప్న టాకీస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో హస్తకళల ఎగ్జిబిషన్ ప్రారంభం







**ఉప్పల్,జూలై12 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో పది రోజుల హస్త కళల “థీమాటిక్ ఎక్సహిబిషన్”ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్,ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో అఫ్ కమ్యూనికేషన్,సువర్చలా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండీక్రాఫ్ట్స్,మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్,గవర్నమెంట్ అఫ్ ఇండియా శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు,దోశాడ కృష్ణచారి సిల్వర్ ఫిలిగురి నేషనల్ అవార్డీ,ఏపిపిసి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ సాగర్ రెడ్డి,లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎక్సహిబిషన్ ని ప్రారంభించారు.ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తుల స్టాల్స్ ని కలియ తిరిగి చూశారు.వారు తయారు చేసే పద్దతిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ప్రోత్సహకాలు మరియు ట్రైనింగ్ తీసుకొని వారి జీవోనోపాధిని మెరుగుపరుచుకుని తయారు చేసిన ఉత్పత్తులను అమ్మకాలు చేస్తున్నారు. హస్తకళా కారులను ప్రోత్సహించవలసినదిగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శృతి పాటిల్ కోరారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పావని శ్రీలత శిష్య ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు తిలకించారు.ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు కొండపల్లి బొమ్మలు నరసాపురం లేసు చేర్యాల పెయింటింగ్స్,సవర పెయింటింగ్స్ లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్,బోబిన్ లేస్ మొదలైనవి సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.జులై 12వ తారీకు నుండి హైదరాబాద్ లోని ఉప్పల్ మినీ శిల్పారామం నందు హస్తకళల థెమటిక్ ఎక్సిబిషన్ ప్రారంభం అవుతున్నది.ఈ ఎక్సిబిషన్ అభివృద్ధి కమిషనర్ (హస్తకళలు) మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గోవెర్నెమెంట్ అఫ్ ఇండియా వారి ఆర్ధిక సహకారంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతుంది.ఈ ఎక్సిబిషన్ 10 రోజులు అనగా జులై 21వ తారీకు వరకు జరుగును.ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు అనగా కొండపల్లి బొమ్మల ,నరసాపురం లేసు చేర్యాల పెయింటింగ్స్ సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు,పామ్ లీఫ్ క్రాఫ్ట్ బోబిన్ లేస్ మొదలగు హస్త కళల ప్రదర్శన మరియు అమ్మకం 50 మంది ఆర్టిసన్స్ తో చేయబడును. ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కలదు.

# కామారెడ్డి కాంగ్రెస్ లో ఏమి జరుగుతోంది..!



**కామారెడ్డి,జూలై12(సూర్యరేఖ)** 10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి నియోజకవర్గ రాజకీయాలు తల నొప్పిగా మారాయి.ఇక్కడి నేతలు గ్రూపు రాజకీయాలతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట మసకబారుతుందన్న ప్రచారం సాగుతుంది.ఇప్పటికే పదవుల పంపకంలో వచ్చిన వివాదం గాంధీ భవన్ వరకు చేరింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నుండి సస్పెండ్ అయిన మునిసిపల్ వైస్ చైర్మన్ గడ్డం హిందూ ప్రియ ఆమె భర్త గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీనికి తోడు కామారెడ్డి నుండి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కామారెడ్డి నుండి బరిలోకి దిగారు.ఆ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీచిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మాత్రం బిజెపి గాలి వీచింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కామారెడ్డి జిల్లా రాజకీయాల్లో వర్గాలు గ్రూపులు తయారయ్యాయి.కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భర్త గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అరెస్టుతో నియోజకవర్గంలో తీవ్ర చర్చ మొదలైంది.అక్రమంగా పేలుడు పదార్థాలు కలిగి ఉన్న కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కామారెడ్డి పట్టణ పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.తీరా బెయిల్ పై బయటకు వచ్చారు.కాగా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. పార్టీ సీనియర్ నేత పెద్దమనిషి అని ఉద్దేశించి పరోక్ష వాక్యాలు చేశారు. తన అరెస్టుకు సదరు నేత కారణమం టూ ఘాటుగా స్పందించారు రాజకీయ కుట్రలో భాగంగానే తనను పేలుడు పదార్థాల కేసులో అరెస్టు చేశారని,దీని వెనక కామారెడ్డికి చెందిన ఓ పెద్ద ఆయన హస్తం ఉందని ఆరోపించారు. మరి ఇదంతా పెద్దమనిషి నడిపిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.ఈ విషయాన్ని పార్టీ హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్తానని కాంగ్రెస్ పార్టీ తన పట్ల సానుకూలంగా ఉందని అన్నారు.తనపై కుట్రలు చేసిన పెద్దమనిషపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.మరోవైపు చంద్రశేఖర్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ నేతలు కోపంతో ఉన్నారు. ఆయనపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.తాజాగా నెలకొన్న వివాదాలతో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, పార్టీ ప్రతిష్టను దిగదర్చే నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారని తెలిసింది.లేని పక్షంలో తాము ముక్కుముడిగా రాజీనామాలు చేస్తామని, షబ్బీర్ అలీ వర్గీయులు పార్టీ నాయకత్వానికి తేల్చి చెప్పినట్లు సమాచారం.పక్క నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మదన్మోహన్ తన పలుకుబడితో అధిష్టానాన్ని మెప్పించి నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రజలలో మమేకమై ఉన్నారు.ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వెంటనే మంజూరు చేయిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తున్నాడు. కామారెడ్డి నియోజకవర్గంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకొని నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు కోరుతున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ అంటే షబ్బీర్ అలీ షబ్బీర్ అలీ అంటే కాంగ్రెస్ పార్టీ అనే విధంగా ఉండేది.ఇప్పుడు మాత్రం గ్రూపు తగాదాలతో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది.

# సామాజిక సేవలో మరో ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

## -నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి..



**కొల్చారం,జూలై12(సూర్య రేఖ):** నర్సాపూర్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో హత్నూర,నర్సాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా 63 మంది లబ్ధిదారులకు మంజూరైన 30,58,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొని తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య,ఆర్థిక ఇబ్బందులకు ఇది పెద్ద భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యంగా తమకు అండగా నిలుస్తున్న ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ..ప్రజల కష్టాలు వినడమే కాదు,వాటికి పరిష్కారాలు చూపించడమే నా ధ్యేయమని,ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తున్నా,కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి పక్షంగా నిలుస్తూ,న్యాయాన్ని అందించేందుకు నిబద్ధంగా పనిచేస్తోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి..





**రామాయంపేట,జూలై12(సూర్యరేఖ)** విద్యుత్ షాక్ తో ఒక యువకుడు మృతి చెందిన ఘటన రామాయంపేట పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేట పట్టణం ఆరవ వార్డుకు చెందిన గాయంతి శ్రీకాంత్ తండ్రి రాజయ్య (22)వర్షాకాలం నేపథ్యంలో తన వ్యవసాయ పొలం వద్ద పొలం సాగు చేయడానికి,వెళ్ళగా వ్యవసాయ ఒడ్డుపైన ఉన్న గడ్డిని సాగు చేసే క్రమంలో పచ్చి గడ్డిలో ఉన్న విద్యుత్ కేబుల్ వైర్ తగిలి విద్యుత్ షాక్ గురై అక్కడ పడిపోవడంతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయదారులు చూసి తన కుటుంబానికి సమాచారం చేరవేయగా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు స్థానికులు ఉటావుటిన రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి మందలించిందని..ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**రాజేంద్రనగర్,జూలై12 (సూర్యరేఖ)** తల్లి మందలించిందని మనస్తాపానికి గురై ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదర్ గూడకు చెందిన సునీల్ (19) 10వ తరగతి ఫెయిల్ అయి ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్నాడు. దీంతో తల్లి బుద్ధిగా చదువుకొని ఇంటి వద్ద ఉండాలని సూచించింది.ఇదే విషయమై శనివారం ఉదయం కుమారున్ని మందలించింది. మనస్థాపానికి గురై సునీల్ ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు ధ్రువీకరించారు.మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?




డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నా రా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డ బ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువు లు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూఒన్ ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

## 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్

ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన ‘హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్’ నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# సాంప్రదాయ బద్ధంగా బోనాలు

## బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధ చేయాలి..

## ఆలయాల కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పని చేయాలి..

## బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,జులై12(సూర్యరేఖ)** బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని ఆలయాల కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని పండుగ ఆలయాలకు రూ.27 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన బోనాల పండుగను పురస్కరించుకుని మైలార్ దేవులపల్లి రాజేంద్రనగర్,అత్తాపూర్,శాస్త్రీపురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు,బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఉదారంగా నిధులు కేటాయించారు.అందులో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మొత్తం రూ.27 లక్షల విలువైన 79 చెక్కులను ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఈ నిధులు బోనాల పండుగ సందర్భంగా ఆలయాల అలంకరణ విద్యుద్దీకరణ భక్తుల సౌకర్యాలు,పండుగ నిర్వహణకు వినియోగించబడతాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. మన సంస్కృతి సాంప్రదాయాలను మరింత పెంపొందించే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక



సహాయాన్ని ఆలయాల అలంకరణ, బోనాల ఉత్సవాల కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఆయన వ్యాఖ్యానించారు.ఈ పండుగను భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.భక్తులు బోనాలు తీసుకువచ్చే క్రమంలో రోడ్లు,వీధిదీపాలు,డ్రైనేజీ నిర్వాహణ వంటి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి,ఆలయ ఈఓ రమాదేవి సిద్దులగుట్ట ఈఓ రామ శర్మ,స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలోని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్..**



**కొల్చారం,జూలై12(సూర్య రేఖ):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎన్నో ఏళ్ల కలలు నిజం చేస్తూ బీసీలు అత్యధికంగా ఉన్నచోట బీసీలకు ఉద్యోగాలలో గాని స్థానిక సంస్థల పదవులలో గాని ఉన్నత స్థానం కల్పించాలని సదుద్దేశంతో ఏదైతే ఈ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీచేసిన ముఖ్యమంత్రి సహచర మంత్రులకు,బీసీ సంక్షేమం తరుపున మంత్రివర్గంలో పనిచేసిన బీసీ రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు,అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత బిఆర్ ఎస్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో 10 సంవత్సరాలు మంత్రివర్గంలో పనిచేస్తూ బీసీ మంత్రులు గాని,బీసీ నాయకత్వం గానీ,ఏనాడు బీసీ రిజర్వేషన్ 33% నుంచి 23% తగ్గించిన నోరు విప్పకుండా ఉండి ఇప్పుడు ముఖ్యమంత్రి బీసీలను 33 శాతం నుంచి 42 శాతానికి పెంచిన సందర్భంలో జీర్ణించుకోలేక పోతున్నార న్నారు.అలాంటి కల్లబొల్లి నాయకుల మాటలు నమ్మద్దని బీసీ సమాజానికి తెలియజేస్తూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా,మా కొల్చారం మండలంలో కూడా బీసీ నాయకత్వం బలపడి రాష్ట్రంలోనూ జిల్లాలోనూ కొల్చారం మండలంలోని అన్ని వర్గాలను కలుపుకొని రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీసీలు ముందు వరుసలో ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని స్థానాలు పోటీ చేసి ఏదైతే బీసీ సంక్షేమం కోసం పాటుపడుతున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత పార్లమెంట్ ప్రత్యక్ష నాయకుడు రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గిఫ్ట్ గా ఇచ్చి బీసీల సత్తా చాటాలని అన్నారు.అందులో భాగంగానే ముఖ్యమంత్రికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సిఐ,లు

**బెల్లంపల్లి,జులై12 (సూర్యరేఖ)** ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని నూతన సీఐలు మంచిర్యాల డిపో మేనేజర్,ను కలిశారు. శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ సీఐ అనూక్,తాండూరు సీఐ.దేవయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణ,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు





చేసుకోకుండా పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు బీరప్ప టెంపుల్ - అనంత సాగర్ - 32లక్షలుసీతా రామ చంద్ర స్వామి టెంపుల్ - రాఘవాపూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం - రావూరుకుల 50లక్షలు మొత్తంగా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని చెప్పారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మా గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయింది కనుక తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాల వారిని వెనుకబడిన తరగతిగా ఎప్పుడు మారుస్తారని ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం

**కల్తీ కల్లు ఘటన బాధాకరం : మంత్రి జూపల్లి**



**వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు ఘటన చోటు చేసుకోవడం బాధాకరం. ఈ ఘటనకు బాధ్యులైన ఎక్సైజ్ అధికారిని సస్పెండ్ చేశాం . కల్లు దుకాణాలను సీజ్ చేయడం జరిగింది . నిందితులను వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు . కల్తీ కల్లు ఘటనలను ఉపేక్షించేది లేదని అన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది . దీన్ని అరికట్టడానికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది . గౌడ సోదరుల సంక్షేమం, జీవన ఉపాధి కోసం పెద్ద ఎత్తున ఈత, తాటి చెట్లను నాటే కార్యక్రమం చేపడుతాం .ప్రభుత్వ స్థలాల్లో, కాల్వ గట్లపై ఈత, తాటి చెట్లను నాటుతాం. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి ఎక్సైజ్ శాఖకు అదనపు నిధులు కేటాయించాలని కోరతాం . ఈత, తాటి ఉప ఉత్పత్తులైన నీరా లాంటి వాటి విక్రయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం. మాదక ద్రవ్యాలు జీవితానికి, సమాజానికి ప్రమాదకరం. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం.త్వరలోనే రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహిస్తాం. నిందితులపై కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపి చేతులు దులుపుకోవడం ఒక్కటే సరిపోదని అన్నారు.

## బాసరలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్



**నిర్మల్ :** శనివారం నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ ×శ్రీ సరస్వతి దేవి ఆలయంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతో పాటు, రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు.అనంతరం, దేవస్థాన ప్రాంగణంలో ×పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన× చేశారు. ఇందులో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, టాయిలెట్లు వంటి పలు మౌలిక వసతుల పనులు ప్రారంభించారు.

# బిజినెస్

## డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?



డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నా రా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూ1 ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

## 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్



ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం..

# ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు



మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఒటిపి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు.

## భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ విఎస్ఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విఎల్ఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో విఎల్ఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా విఎల్ఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. విఎల్ఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేకులు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల విఎల్ఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.

# స్పోర్ట్స్

# చరిత్ర సృష్టించిన శుబ్‌మన్ గిల్..

# కోహ్లి ఆల్‌టైమ్ రికార్డు బద్దలు



టీమిండియా నయా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డ మీద ఓ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా కెప్టెన్‌గా అరుదైన ఘనత సాధించాడు. ఈ క్రమంలో భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లి పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును గిల్ బద్దలు కొట్టాడు. ాగా టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టులు ఆడేందుకు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

టెస్టు సారథిగా అరంగేట్రంలోనే సెంచరీ

ఇక ఈ సిరీస్ ద్వారానే టీమిండియా టెస్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ తన ప్రయాణం మొదలుపెట్టాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ కీలకమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి భారీ శతకం (147) సాధించాడు. తద్వారా టెస్టు జట్టు సారథిగా తొలి ప్రయత్నంలోనే సెంచరీ చేసి అనేక రికార్డులను గిల్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక అదే మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో గిల్ కేవలం ఎనిమిది పరుగులు మాత్రమే చేసి నిష్క్రమించాడు. అయితే, ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో మాత్రం గిల్ తన విశ్వరూపం చూపించాడు.

**డబుల్ సెంచరీ, శతకంతో చెలరేగి**

తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా భారీ డబుల్ సెంచరీ (269)తో దుమ్ములేపిన ప్రిన్స్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత శతకం (161) సాధించాడు. తద్వారా ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత ఆటగాడు, కెప్టెన్‌గా గిల్ కోహ్లి పేరిట ఉన్న రికార్డును తిరగరాశాడు. ఇక తాజాగా లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో గిల్ స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 44 బంతులు ఎదుర్కొన్న కెప్టెన్ సాబ్.. రెండు ఫోర్ల సాయంతో కేవలం 16 పరుగులే రాబట్టాడు. శుక్రవారం నాటి రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ పెవిలియన్ చేరాడు.

ఆసియా తొలి కెప్టెన్‌గా..

అయితే, మూడో టెస్టులో గిల్ విఫలమైనప్పటికీ.. అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటికి ఐదు ఇన్నింగ్స్ మాత్రమే ఆడిన గిల్ ఏకంగా 601 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ గడ్డ మీద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా తొలి కెప్టెన్‌గా గిల్ ప్రపంచ రికార్డు సాధించాడు. అంతకుముందు కోహ్లి పేరిట ఈ రికార్డు ఉండేది.

ఇంగ్లండ్ గడ్డ మీద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా కెప్టెన్లు వీరే

శుబ్‌మన్ గిల్ (ఇండియా)- 601౦ రన్స్- 2025లో..
విరాట్ కోహ్లి (ఇండియా)- 593 రన్స్- 2018లో..
మహ్మద్ అజారుద్దీన్ (ఇండియా)- 426 రన్స్- 1990లో..
జావేద్ మియాందాద్ (పాకిస్తాన్)- 364 రన్స్- 1992లో..
సౌరవ్ గంగూలీ (ఇండియా)- 351 రన్స్- 2002లో...

ఇక ఓవరాల్‌గా ఇంగ్లండ్ గడ్డ మీద ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన కెప్టెన్ల జాబితాలో... గిల్ మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజం అలెన్ బోర్డర్ (597)ను గిల్ అధిగమించాడు. ఇక ఈ లిస్టులో గ్యారీ సోబర్స్ (722), గ్రేమ్ స్మిత్ (714) గిల్ కంటే ముందు వరుసలో ఉన్నారు.

## కేఎల్ రాహుల్, గిల్ తప్పుల వల్లే ఇలా జరిగింది: ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం



కేఎల్ రాహుల్ పొరపాటుతో పాటు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తీసుకున్న నిర్ణయం వల్లే ప్రత్యర్థిని నామమాత్రపు స్కోరుకు నిలువరించే వీలు లేకపోయిందని ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. కాగా లార్డ్స్ వేదికగా భారత్- ఇంగ్లండ్ మధ్య గురువారం మూడో టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు తొలుత బ్యాటింగ్ చేసి.. మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే, 251/4 ఓవర్‌నైట్ స్కోరుతో శుక్రవారం నాటి రెండో రోజు ఆట మొదలుపెట్టిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. బెన్ స్టోక్స్ (44), క్రిస్ వోక్స్ (0), సెంచరీ వీరుడు జో రూట్ (104)లను భారత పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా త్వరత్వరగానే పెవిలియన్ చేర్చాడు. ఇలాంటి దశలో వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ (51), టెయిలెండర్ బ్రైడన్ కార్స్ (56) అద్భుత హాఫ్ సెంచరీలతో చెలరేగి.. జట్టుకు మెరుగైన స్కోరు అందించారు. నిజానికి జేమీ స్మిత్ ఐదు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేశాడు. మరోవైపు.. రెండో రోజు ఆటలో కేవలం 63 డెలివరీలు సంధించిన తర్వాతనే బంతిని మార్చాలంటూ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ పట్టుబట్టాడు. అప్పటికి బుమ్రా ఆ బంతితో బాగానే రాణిస్తున్నా.. గిల్ అంపైర్‌తో వాదనకు దిగి మరీ బంతిని మార్పించాడు. అయితే, దురదృష్టవశాత్తూ పాత బంతి కంటే అంపైర్ ఇచ్చిన కొత్త బంతి మరింత వాడినదానిలా ఉండటంతో టీమిండియాకు షాక్ తగిలింది. మొమెంటమ్ మారిపోయింది. ఈ నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.. "రెండోరోజు టీమిండియా చేసిన రెండు తప్పిదాల వల్ల ఇంగ్లండ్‌ను త్వరగా ఆలౌట్ చేసే అవకాశం చేజారింది. కేఎల్ రాహుల్ జేమీ స్మిత్ క్యాచ్ జారవిడవడమే అన్నిటికంటే పెద్ద తప్పు. అక్కడే మ్యాచ్ స్వరూపం మారిపోయింది. స్మిత్ ఐదు పరుగుల వద్ద ఉన్నపుడు రాహుల్ క్యాచ్ మిస్ చేశాడు. ఆ తర్వాత అతడు బ్రైడన్ కార్స్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. ఒకవేళ రాహుల్ గనుక అప్పుడే క్యాచ్ అందుకుని ఉంటే ఇలా జరిగేది కాదు. ఇక రెండోది... అసలు బంతిని మార్చమని ఎందుకు అడిగారో అర్థం కాలేదు. అప్పటికే తొలి సెషన్‌లోనే మూడు వికెట్లు తీశారు. అలాంటపుడు బంతిని మార్చాల్సిన అవసరం ఏముంది?

## మనం నియంత్రించలేం..

## నా మ్యాచ్ ఫీజును పోగొట్టుకోలేను: బుమ్రా



ఇంటర్నెట్ డెస్క్: ఇప్పుడందరి నోళ్లల్లో 'బంతి మార్పు' అంశమే నానుతోంది. మాజీ క్రికెటర్ల నుంచి ప్రస్తుతం ఇంగ్లాండ్ - భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఆటగాళ్ల వరకూ అందరూ దీని పైనే కామెంట్లు చేస్తున్నారు. మరి లార్డ్స్‌లో ఐదు వికెట్లు తీసిన జస్‌ప్రీత్ బుమ్రా ఎదుట కూడా ఇదే ప్రశ్న ఎదురుకాకుండా ఉంటుందా? ఈవిషయాన్నే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకర్లు అడిగేశారు. అయితే, బుమ్రా ఇచ్చిన సమాధానం హాస్యభరితంగా ఉండటం గమనార్హం. "బంతిలో మార్పులను నియంత్రించడం కష్టమే. అయితే, ఈ అంశంపై మాట్లాడి నేను నా సొమ్మును పోగొట్టుకోవాలని అనుకోవడం లేదు. చాలా కష్టపడి ఆడా. చాలా ఓవర్లు బౌలింగ్ వేశా. కాబట్టి, ఎలాంటి వివాదాస్పద స్టేట్‌మెంట్లు ఇవ్వదల్చుకోలేదు. అలాగే మ్యాచ్ ఫీజును కోల్పోదల్చుకోలేదు. మనం మార్చలేం. అలాగే పోరాడలేం. కొన్నిసార్లు మనకు అనుకూలంగా నిర్ణయాలు రావు. మరికొన్నిసార్లు వస్తుంటాయి" అని వ్యాఖ్యానించాడు. అదే సమయంలో ఓ రిపోర్టర్ ఫోన్ మోగడంతో స్పందించిన బుమ్రా 'ఎవరి భార్యో ఫోన్ చేస్తున్నారు' అనడంతో అంతా నవ్వేశారు. మేమంతా బుమ్రా ఏం చెబితే అదే ఫాలో అవుతామని తొలిరోజు అనంతరం యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాడు. ఆ మాటలను బుమ్రా ఎదుట ప్రస్తావించగా.. సరదాగా స్పందించాడు. "అసలు నితీశ్ చెప్పిన ఆన్సర్ తప్పు. అతడు నన్నేమీ అడగలేదు. అయితే, ఈ యువ క్రికెటర్ చాలా ఆత్మవిశ్వాసంతో ఉంటాడు. మా నుంచి ఇలాంటి కుర్రాళ్లకు మరింత గైడెన్స్ అవసరం లేదు. నా అవసరం ఎప్పుడు ఉన్నా వారికి తప్పకుండా అందుబాటులో ఉంటా. నా అనుభవాలను పంచుకుంటా. ఇక్కడ గత పర్యటనల్లో నేర్చుకున్న అంశాలను వారికి చెబుతా. సింపుల్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తా. అదే వారికీ చెబుతుంటా. ప్రతి విషయంలోనూ కలగజేసుకొని వారికి మరీ ఎక్కువగా చెప్పేయను. నా టెక్నిక్, నా బౌలింగ్ విధానం వారితో పోలిస్తే విభిన్నం. కాబట్టి నేను ఇచ్చే సూచనలు ఒక్కోసారి వర్కౌట్ కాకపోవచ్చు" అని బుమ్రా వ్యాఖ్యానించాడు. "లార్డ్స్ ఆనర్స్ బోర్డులో పేరు ఎక్కడం చాలా సంతోషంగా ఉంది. ప్రతిసారీ కెమెరాలు మనపైనే ఉంటాయి. ప్రాక్టీస్ చేస్తున్నా చుట్టూ ఓ కన్నేసి ఉంటాయి. ఇప్పుడున్న వ్యూస్, సబ్‌స్క్రైబర్ల తరంలో ప్రతిఒక్కరూ తమకంటూ సంచలనం సృష్టించాలని కోరుకుంటారు. వాటిని ఆపడం నా చేతుల్లో లేదు. భారత జెర్సీ వేసుకున్నా, లేకపోయినా మనల్ని జడ్జ్ చేసేవాళ్లు ఉంటారు. ప్రతి క్రికెటర్‌కు ఇది తప్పదు. నేను టీవీల్లో కనిపిస్తున్నంత కాలం గమనించేవాళ్లూ ఉంటారు. సచిన్ తెందూల్కర్ 200 టెస్టులు ఆడినా.. ఇప్పటికీ ఆయనపై చాలామంది తమ అభిప్రాయాలను చెబుతూనే ఉంటారు" అని భారత పేసర్ తెలిపాడు.

# మూడు నిమిషాల పాటకు రూ. 2కోట్లు



చాలా మంది హీరోయిన్ చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతు న్నారు. అలా వచ్చిన వారు ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫెవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021)తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పెళ్లి సందడి విజయం తర్వాత శ్రీలీలకు తెలుగు చిత్రాలలో పలు ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. పెళ్లి సందడి తర్వాత ధమకా సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం, నితిన్ రాబిన్ హుడ్ చిత్రాల్లో నటించింది. వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి కాస్త బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే కిరిటీ హీరోగా నటిస్తున్న జూనియర్ సినిమాలోనూ నటిస్తుంది. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఈ సాంగ్ కోసం రూ. 2కోట్లు అందుకుంది ఈ చిన్నది.

# సంక్రాంతికి రఫ్ఫాడించడమే ఇక..!



మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర చిత్రంకి సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ లేవు. కాని దాని తర్వాత సెట్స్ పైకి వెళ్లిన అనీల్ రావిపూడి చిత్రానికి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్స్ సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ఈ సినిమా ఏ స్థాయిలో హైప్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మెగా అభిమానుల్లోనే కాకుండా, తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌పై వదంతులు జోరుగా వినిపిస్తున్నాయి. మెగాస్టార్ ఈ సినిమాలో తన అసలు పేరు 'శివశంకర్ వరప్రసాద్' పేరుతో పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సంక్రాంతి రిలీజ్ కావడంతో పండుగ నేపథ్యానికి తగ్గట్టుగా టైటిల్ ఉంటుందంటూ ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే డిఫరెంట్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఇంకా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ టైటిల్‌తో చిరు మంచి హిట్ కొట్టడం గ్యారెంటీ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాకి మరో హైలైట్.. విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్. ఇటీవలే ఈ విషయాన్ని వెంకటేష్ స్వయంగా ప్రకటించారు. చిరంజీవి పాత్ర డ్రిల్ మాస్టర్ శివశంకర్ వరప్రసాద్ అని తెలిసినప్పటి నుంచి వెంకటేష్ పాత్రపై కూడా ఆసక్తి పెరిగిపోయింది. ఇప్పటికే ముస్సోరిలో కీలక సీన్లు షూట్ కాగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఆగస్ట్ 22న చిరంజీవి బర్త్‌డే సందర్భంగా చిత్రబృందం భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. అదే రోజు టైటిల్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్ వీడియోను విడుదల చేయనున్నారట. అయితే దీనికి సంబంధించి భారీ వేడుకని ప్లాన్ చేస్తున్నారని, అలానే ప్రమోషనల్ కార్యక్రమాలని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీపై క్రేజ్ ఎలా ఉందంటే%ొ% షూటింగ్ పూర్తికాకముందే ఓటీటీ హక్కులు అమ్ముడుపోయాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో దాదాపు రూ. 55%-%60 కోట్ల మధ్య డీల్ క్లోజ్ చేసినట్టు ఫిల్మ్ నగర్ టాక్. చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై ఉన్న నమ్మకంతోనే ప్రైమ్ ఈ బిగ్ డీల్‌కు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుండగా, కేథరిన్ ట్రెసా, గణేష్, బలగం మురళీధర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు .. ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

# ఎద పరువాలతో అదితి బుధతోకి గ్లామర్‌షో అదుర్స్



# ఒకేసారి నాలుగు పాత్రల్లో అల్లు అర్జున్



ఇంటర్నెట్‌డెస్క్: అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. '%ూా% 22' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. ఇందులో అల్లు అర్జున్ రోల్‌కు సంబంధించిన కొన్నిరోజులుగా కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయన రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారని మొదట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర వార్త సినీ ప్రియులను ముఖ్యంగా అల్లు అర్జున్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ మూడు తరాలకు చెందిన నలుగురు వ్యక్తుల పాత్రల్లో కనిపించనున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ మేరకు తాత, తండ్రి, ఇద్దరు కుమారులుగా ఆయన స్క్రీన్‌పై సందడి చేయనున్నారని టాక్. అట్లీ ఐడియాకు ఫిదా అయిన బన్నీ సైతం ఆయా లుక్స్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. మరోవైపు, హీరో లుక్స్‌కు సంబంధించి టీమ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ తాజాగా వచ్చిన కథనాలు నిజమైతే.. ఒక సినిమా కోసం విభిన్నమైన పాత్రల్లో అల్లు అర్జున్ నటించడం ఇదే తొలిసారి కానుండటం విశేషం. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఇది నిర్మితం కానుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్స్ నటించనున్నట్లు టాక్. అందులో ఒకరు దీపికా పదుకొణె అని టీమ్ స్పష్టతనిచ్చింది. మిగిలిన హీరోయిన్స్‌కు సంబంధించి జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక, భాగ్యశ్రీ బోర్సే పేర్లు వినిపిస్తున్నాయి. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది.ఖ

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,